*గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ ఎల్ నరసింహా రెడ్డి*

*మరియు*

*గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ చల్లా కోదండరామ్*

**రిట్ అప్పీలు నెం.2072/2005**

**తీర్పు:(గౌరవనీయ న్యాయమూర్తి**శ్రీ. *ఎల్.నరసింహా రెడ్డి గారిచే వెలువరించబడెను )*

గౌరనీయులైన సింగిల్ జడ్జి వారు తేది : 08-08-2005 నాడు రిట్ పిటిషన్ సంఖ్య . 28426/1998లో జారీ చేసిన ఉత్తర్వుకు వ్యతిరేకముగా , అప్పీలు దారుడే ఈ రిట్ అప్పీలును దాఖలు చేసెను.

అప్పీలుదారుడు హైదరాబాద్ లోని చిన్నతరహా పరిశ్రమల యూనిట్ ను నడిపిస్తున్నాడు .. రెండవ ప్రతివాది 1973వ సంవత్సరములో , ఆ పరిశ్రమలో ఉద్యోగములోప్రవేశించెను .వ్యాపారము లేనందున , 1995వ సంవత్సరములో పరిశ్రమను మూసివేసిరి . ఆ పరిశ్రమలో దాదాపు 10 మంది ఉద్యోగులుండిరి.అట్టి పరిశ్రమ తన ఉద్యోగులకు ఏక మొత్తముగా చెల్లింపులు చేయుటతోవారు అంగీకరించి, ఆ సంస్థను వదిలి వెళ్ళి పోయిరి . కానీ, రెండవ ప్రతివాది మాత్రము పరిశ్రమ వారితో ఏకీభవించలేదు.

రెండవ ప్రతివాది తనను తిరిగి ఉద్యోగములో చేర్చుకొనవలెననియూ , తనకు ఉద్యోగములో కొనసాగించుచూ అప్పటి సమయము నుండి , అనగా వెనకటి కాలమునకు జీతము పూర్తిగా చెల్లించవలెనని లేబర్ కోర్టు I హైదరాబాదులో ఐ.డి.సంఖ్య. 7/1997 ను దాఖలు చేసెను .పరిశ్రమ యూనిట్ మూసివేయుట గూర్చియూ , తర్వాత ఒకవైపు అప్పీలుదారుతో , మరొక వైపు కార్మిక సంఘముతో కుదిరిన ఒప్పందము , గూర్చియు, మరియు సంస్థ వారు ఏక మొత్తముగా చెల్లించే పైకమును, ఆమె నిరాకరించినదనియు, ఆమె సూచించెను .ఆమెను ఉద్యోగము నుండి తొలగించుట , పరిశ్రమల వివాదాల చట్టము (క్లుప్తముగా చట్టము )లోని విభాగము 25-ఎఫ్ కు వ్యతిరేకముగా నున్నదని మనవి చేసెను .అప్పీలుదారు ఐ .డి (ఇండస్ట్రియల్ డిస్ పూట్ )ను వ్యతిరేకిస్తూ , అది ఉద్యోగము నుండి తొలిగించుట కాదని , పని లేనందున పరిశ్రమనే మొత్తముగా మూసివేసిరని తెల్పెను.అప్పీలుదారు, పరిశ్రమలోని ఉగ్యోగులందరికి , ఒక ఆఫర్ ఇవ్వబడినదని , రెండవ ప్రతివాది తప్ప, మిగిలిన వారు దానికి సమ్మతించిరని మనవి చేసెను.

లేబర్ కోర్టువారు తేది .16-07-1998 నాడు ఐ .డి.ని ఆమోదిస్తూ అవార్డు నిచ్చిరి . 2వ ప్రతివాదినిని ఉద్యోగములో చేర్చుకొనవలెననియూ , ఆమెకు రావలసిన అన్ని లాభములను , అనగా ఉద్యోగములో కొనసాగించి , వెనుకటి కాలమునకు రావలసిన జీతమును ఇవ్వవలెననియు అప్పీలుదారుని ఆదేశించిరి కాగా , అప్పీలుదారు, అట్టి అవార్డును సవాలు చేస్తూ డబ్ల్యు.పి.సంఖ్య.28426/1998 ను దాఖలు చేసెను . ఏక సభ్య ధర్మాసనము వారు ,లేబర్ కోర్టు

వారిచ్చిన అవార్డును పరిశీలించి, దానిలో చట్టవిరుద్ధమైనవి గాని లొసుగులు గాని లేవని తీర్మానించి, రిట్ పిటిషన్ ను కొట్టివేసిరి.

అప్పీలుదారు తరుపున గల న్యాయవాది వాదనలు విన్నాము .2 వ ప్రతివాదికి ప్రాతినిధ్యం లేదు, అయినప్పటికీ ఈ విషయం ఆ ప్రయోజనం కోసం రెండుసార్లు వాయిదా పడింది.

చట్టములోని విభాగము 25–ఎఫ్ కు వ్యతిరేకముగా ఆమెను ఉద్యోగము నుండి తొలగించారన్నదే, లేబర్ కోర్టులో ఆమె యొక్క ముఖ్య వాదన ఉద్యోగములో నిరాటంకముగా కొనసాగకపోవుట అన్నది మాత్రమే అన్ని వేళలా చట్టములోని విభాగము 25–ఎఫ్ క్రిందకు రాదు . పరిశ్రమ పని చేయుచున్నప్పుడు సంబంధిత ఉద్యోగినిని ఒక్కడినే పని అప్పగించు సందర్భములో బయటికి పంపివేస్తే అప్పుడు మాత్రమే ఉద్యోగము నుండి తొలగించినట్లుగా భావించాలి .అప్పీలుదారుని మొత్తము పరిశ్రమను , పనిలేనందున, ఆపి వేసిరనుటలోనూ , ఒక్క ఉద్యోగికి కూడా , పనిని అప్పగించలేదనుటలోనూ ఎలాంటి విభేదము లేదు .మరియు అప్పీలుదారు అట్టి క్లిష్ట సమయములో కూడా తన ఉద్యోగులను విడిచిపెట్టలేదు . మొత్తముగా కొంత పైకమును ఆఫర్ చేసినది . అట్టి ఆఫర్లు చట్టములోని విభాగము 25–ఎఫ్ క్రింద ఉద్యోగము నుండి తొలగింపు ద్వారా ఉద్యోగికి వచ్చు లాభముల కంటే కూడా చాలా అధికమైనవి . లేబర్ కోర్టువారు ఈ విషయాన్ని పరిగణించకుండా

రెండవ ప్రతివాదిని ,చట్టములోని విభాగము 25-ఎఫ్ కు వ్యతిరేకముగా ఉద్యోగము నుండి తొలగించిరని తీర్మానించిరి.

అందువలన మేము రిట్ అప్పీలును ఆమెదిస్తూ ఏక సభ్య ధర్మాసనము వారి ఉత్తర్వులను కొట్టివేయుచున్నాము. ఫలితముగా డబ్ల్యు .పి.సంఖ్య.28426/1998ను ఆమోదించి ఐ.డి.సంఖ్య.7/1997లో తేది. 29/08/1998 నాడు మంజూరు చేసిన అవార్డు కొట్టివేయడమైనది. అయిననూ రెండవ ప్రతివాది అప్పీలుదారు ఆఫర్ చేసిన ప్యాకేజీ స్వీకరించుటకు ఒప్పుకోనినచో , అప్పీలుదారు మిగతా ఉద్యోగులకు ఆఫర్ చేసిన ప్యాకేజీ యొక్క లాభములను 6% వడ్డీని జతపర్చి రెండవ ప్రతివాదికి కూడా ఇవ్వవలెనని అప్పీలుదారుని ఆదేశించడమైనది.

రిట్ అప్పీల్ లో దాఖలు చేసిన ఇతర పిటిషన్ లు పరిష్కరించబడతాయి.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

*ఎల్.నరసింహ రెడ్డి న్యాయమూర్తి*

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

**చల్లా కోదండ రామ్ న్యాయమూర్తి**

తేదీ.08.08.2014